క్లుప్తంగా

దుప్పట్ల పంపిణీ



ఆర్.ఎల్.పురంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పాతపట్నం: మండలంలోని ఆర్.ఎల్.పురం, పెద్దసున్నాపురం గ్రామాల్లోని వృద్ధులకు రామరాజు చారిటబుల్ ట్రస్ట్ మాజీ గౌరవ అధ్యక్షుడు వర్ధంతి సందర్భంగా మంగళవారం ట్రస్ట్ అధ్యక్షుడు రామరాజు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్.ఎల్.పురం సర్పంచ్ అంపోలు శ్రీదేవి, ఎంపీటీసీ రెడ్డి అపర్ణ, రెడ్డి వెంకటరావు, పి.వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్, మన్మధరావు, కోటేశ్వరరావు, లోకేశ్వరరావు పాల్గొన్నారు.

ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకోవాలి



ఆధార్ నమోదును పరిశీలిస్తున్న అధికారులు

సారవకోట: ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకోవాలని ఎంపీడీఓ విశ్వేశ్వరరావు సూచించారు. కిన్నెరవాడ సచివాలయంలో జరుగుతున్న ఆధార్ అప్‌డేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. కొన్నేళ్ల క్రితం ఇచ్చిన ఆధార్ కార్డులను ప్రస్తుతం సచివాలయాలలో అప్‌డేట్ చేస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఓ ప్రసాదరావు ఉన్నారు.

విద్యా సామర్థ్యాలు పెంపొందించాలి

సారవకోట: విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలు పెంపొందించాలని ఎంఈఓ ఎం.వి.రమణ సూచించారు. మంగళవారం మండలంలోని అన్నుపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించి టీఏఆర్ఎల్ నిర్వాహణను పరిశీలించారు.

అసిరితల్లి ఆలయంలో హుండీ చోరీ



చోరీకి గురైన హుండీ

ఆమదాలవలస రూరల్: మండలంలోని నెల్లిపర్తి గ్రామ శివారులో ఉన్న అసిరితల్లి ఆలయంలో హుండీ చోరీకి గురైనట్లు సర్పంచ్ మానుకొండ రాజేశ్వరి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆలయం వద్ద ఉన్న హుండీని గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి అందులో ఉన్న నగదు, కానుకలు చోరీ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు రమణ

సరుబుజ్జిలి: రొట్టవలస గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో పీత బలరాం మృతి చెందారు. మృతుడి భార్య సుజాతకు వైఎస్సార్ బీమా తక్షణసాయం కింద రూ.10 వేలను వైఎస్సార్ సీపీ మండల బూత్ కమిటీ కన్వీనర్ మూడడ్ల రమణ మంగళవారం అందజేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్ అమ్మినాయుడు ఉన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ



కోర్టు వద్ద నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

నరసన్నపేట: స్థానిక కోర్టులో న్యాయవాదులు మంగళవారం విధుల బహిష్కరించారు. ఆమదాలవలస మండలం వంజంగికి చెందిన మహిళా న్యాయవాది పి.లక్ష్మిపై కాకినాడకు చెందిన కొంతమంది దాడి చేసి గాయపరిచిన సంఘటనను ఖండిస్తూ కొంక్యాన జగన్మోహనరావు, జామి కామేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మహిళా న్యాయవాదిపై దాడికి పాల్పడం దారుణమన్నారు. నిందుతులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాదులు ఇప్పిలి తాత, ఆనందరావు, రోణంకి కృష్ణంనాయుడు, రెడ్డి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ సంక్షేమం



పోలాకి: సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పాతపట్నం: సంక్షేమ పథకాలను వృద్ధులకి తెలియజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస: సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి

ఆమదాలవలస: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలు, సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మంగళవారం సాయంత్రం మున్సిపాలిటీ పరిధి ఒకటో వార్డు తిమ్మాపురంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలతో సంక్షేమాన్ని గడపగడపకూ చేరువ చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. పేదల జీవితాలకు సుస్థిరతను చేకూర్చేందుకు జగనన్న కాలనీలతో భరోసా ఇచ్చిన విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. సీఎం జగన్‌తోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యమన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.అప్పలనాయడు, తహసీల్దారు ఎస్.గణపతిరావు, వైఎస్సార్‌సీపీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, మాజీ వైస్‌ఫ్లోర్ లీడర్ ఎ.ఉమామహేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, పార్టీ నాయకులు సంపతిరావు రామారావు, కె.అప్పలనాయుడు, ఎం. చక్రధరరావు, బోర చిన్నంనాయుడు, కె.కిరణ్, మాజీ కౌన్సిలర్లు దుంపల శ్యామలరావు, ఎస్.కామేశ్వరరావు, దుంపల చిరంజీవిరావు, పార్టీ కార్యకర్తలు మామిడి రమేష్, పొన్నాడ చిన్నారావు, మున్సిపల్, హౌసింగ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్, పవన్ ఎక్కడ పోటీచేస్తారో చెప్పాలి..

పోలాకి: పాదయాత్రలు చేస్తామని ప్రచారాలు చేస్తున్న లోకేష్, పవన్‌కల్యాణ్‌లు వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీచేస్తారో కచ్చితంగా చెప్పగలరా..? అని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ప్రశ్నించారు. మంగళవారం ఉర్జాం గ్రామంలో స్థానిక సర్పంచ్ కణితి సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కనీసం ఎమ్మెల్యేలుగా కూడా గెలవలేనివారు పాదయాత్రలు చేస్తే ఏమౌతుందని ఎద్దేవా చేశారు. వీరిద్దరికీ ప్రజా సమస్యలపైనా, ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలపైనా అవగాహనలేదన్నారు. చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలని, ఎన్నికుట్రలు పన్నినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, మాజీ ఎంపీపీ దుంపల భాస్కరరావు, పార్టీ మండల యువజన, ఎస్సీ సెల్, రైతు విభాగం అధ్యక్షుడు రెంటికోట త్రినాథరావు, కె.లక్ష్మణరావు, రావాడ అప్పన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

తప్పుచేసిన వారు ఎంతటివారైనా విడిచిపెట్టొద్దు..

ఉర్జాం గ్రామంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌కు మగతపాడు గ్రామానికి చెందిన రైతు పైల చంద్రశేఖరరావు కలిశారు. తన మూడు ఎకరాల వేరుశనగ పంటలో కొందరు కావాలనే గడ్డిమందు స్ప్రేచేసి పంటను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసి అనుమానితుల పేర్లు చెప్పటంతో.. మరలా వేధిస్తున్నారని తెలిపారు. దీనిపై నరసన్నపేట సీఐ రాముతో అక్కడి నుంచే ఎమ్మెల్యే ఫోన్లో ఎమ్మెల్యే మాట్లాడారు. తప్పుచేసిన వారు ఎంతటివారైనా వడిచిపెట్టొద్దని ఆదేశించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పాతపట్నం: పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని బోరుభద్ర గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందడంతో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ఎంపీపీ దొర సావిత్రమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామ్‌సుందరావు, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు కె.అర్జునుడు, ఎం.తాతయ్య, వైస్ ఎంపీపీ ఎస్.ప్రదీప్, ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ వెంకటరమణ, పార్టీ నాయకులు సవిరిగాన శ్రీనివాసరావు, ఎస్.సోమేశ్వరరావు, అంగురు లక్ష్మణరావు, దొర పార్వతీశం, పనుకు మోహన్, చీకటి పద్మారాజు, ఎనుగతల సూర్యం, పడాల రంజిత్, తులుగు ప్రవీణ్, మురళీ ఆప్టో, దకర చిన్నారావు, తహసీల్దార్ రవిచంద్ర, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఎంపీఓ సురేష్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కల్యాణ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఔదార్యం



ఇందుమతికి ఆర్థికసాయం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

నరసన్నపేట: కళింగ కోమట్ల సంఘంలో సభ్యుడైన పాట్నూరు శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పెద్ద కర్మ నిమిత్తం కళింగ వైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో రూ. 65వేలు మృతుడి భార్య ఇందుమతికి అందజేసినట్లు సంఘం సభ్యుడు ముచ్చేటి సుధాకర్ తెలిపారు. తిలారుకు చెందిన శ్రీనివాసరావు వారం క్రితం మృతి చెందారు. దహన సంస్కారాలను గ్రామస్తుల సహకారంతో నిర్వహించారు. పెద్దకర్మ చేయడానికి ఇందుమతి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని ఆర్థికసాయం అందజేశామన్నారు. ఈ మేరకు రూ.65 వేలను నరసన్నపేట వైశ్య సంఘం అధ్యక్షుడు ఊణ్ణ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం అందించినట్లు తెలిపారు. సంఘంలో ఉన్న సభ్యులు రూ.51 వేలు వితరణ చేశారని, జగన్నాథ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు రూ.14 వేలు సమకూర్చారన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి



కొత్తూరు: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: బాలికలు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని వసప కేజీబీవీలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఎస్పీఓ బిడ్డక రూప ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రీడలు, డిబేట్, వ్యాసరచనతోపాటు పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు కరాటే ప్రదర్శన ఆకట్టుకుంది. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ నాయకులు గోగుల వరప్రసాదరావు నాయుడు, కామక త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

హిరమండలం: బాలికల విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలం ప్రత్యేక అధికారి ఎస్.కృష్ణవేణి అన్నారు. కేజీబీవీలో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. యోగా, కరాటే, డ్రిల్ వంటి విన్యాసాలను విద్యార్థులు నిర్వహించారు.

నరసన్నపేట: నేటి సామాజిక మాధ్యమాల పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శాంతి హేమ్ అన్నారు. డిగ్రీ కళాశాల్లో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

పొందూరు: మండలంలోని వివిధ పాఠశాలల్లో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తాడివలస పాఠశాలలో విద్యార్థిని గురుగు బెల్లి ఢిల్లీశ్వరి ఇచ్చిన వివేకానంద స్వామి స్ఫూర్తిదాయక ప్రసంగానికి మెచ్చిన పలువురు నగదు బహుమతిని అందించారు. ఏపీజీవీబీ జనరల్ మేనేజర్ పంపించిన రూ. 5 వేలు నగదును తాడివలస ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ అరుణ్‌కుమార్ విద్యార్థినికి అందజేశారు. అదే పాఠశాలకు చెందిన రావాడ పాపారావు మాస్టారు రూ. 2 వేలు నగదును, మరో నలుగురు క్రమశిక్షణతో మెలుగుతున్న విద్యార్థులకు రూ.500 చొప్పున అందజేశారు. హెచ్‌ఎం లఖినేని హేమనాచార్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాతపట్నం: బాలికలు దృఢచిత్తం కలిగి ఉండాలని ఏఎస్ఐ తమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మండలంలోని బొమ్మిక గ్రామ సమీపంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ లైన్ సిబ్బంది సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎం పి.మార్కెండెయులు, చలపతిరావు, చైల్డ్‌లైన్ ప్రతినిధులు జగన్నాథం, పోలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- ఇద్దరికి తీవ్రగాయాలు

హిరమండలం: మండలంలోని కొండరాగోలు సమీపంలో అలికాం-బత్తిలి రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పెద్దగూడ పంచాయతీ లంగగుడ్డి గ్రామానికి చెందిన సవర కురమయ్య (47), మరో ఇద్దరితో కలిసి ద్విచక్ర వాహనంపై హిరమండలం నుంచి కొత్తూరు వైపు వెళ్తున్నారు. కొండరాగోలు సమీపంలో ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టడంతో బైక్‌పై వెనుక కూర్చున్న కురమయ్య రోడ్డుపై పడి తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు.

బైక్‌పై వెళ్తున్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరిది పెద్దగూడ పంచాయతీ రాజపురం గ్రామం. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. వీరు ముగ్గురు పాస్టర్లుగా పోలీసులు గుర్తించారు. సమాచారాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎస్ఐ జి.నారాయణస్వామి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

సంక్షిప్తంగా...

వలంటీర్లకు నియామకపత్రాల అందజేత

పాతపట్నం: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందజేయాలని గ్రామ వలంటీర్లకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాతపట్నం మేజర్ పంచాయతీలో ఎంపికైన వలంటీర్లకు నియమక పత్రాలను అందజేశారు. ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఈఓపీఆర్డీ ప్రసాద్ పండా, వైస్ ఎంపీపీ ఎస్.ప్రదీప్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎనుగుతల సూర్యం, గోకవలస రాము పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధే సీఎం జగన్ ధ్యేయం

కొత్తూరు: రహదారులను అభివృద్ధి చేయడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా తీసుకున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని మెట్టూరు-వసప, ఏబీ రోడ్డు నుంచి అంగూరు రోడ్లుకు రూ. 24 లక్షలతో మరమ్మతులు చేపట్టే పనులు మంగళవారం ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్ సూర్యనారాయణ, జేఈ రాజశేఖర్, మదనాపురం సర్పంచ్ కొంచాడ వెంకటరమణమూర్తి, ఉప సర్పంచ్ మొజ్జాడ చక్రపాణి, శ్రీనివాసరావు, కలమట రమేష్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి నృత్య పోటీల్లో ప్రతిభ

ఆమదాలవలస: ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు నాగ్‌పూర్‌లో గల శ్రీకృష్ణ సాంస్కృతిక సమ్మేళనం వారు నిర్వహించిన జాతీయ సంగీతం, నృత్య పోటీల్లో ఆమదాలవలసకు చెందిన షిర్డీ సాయి నృత్య నికేతన్ గురువు రామకౌండిన్య, విద్యార్థులు సాయిరోహిత్, మోక్షిత ఉత్తమ ప్రతిభ కనబర్చారు. పలు బహుమతులు పొందినట్లు సంస్థ గురువు మంగళవారం తెలిపారు. కూచిపూడి, జానపదం జూనియర్ సోలో విభాగంలో మోక్షిత ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. కూచిపూడి, భరతనాట్యం విభాగాలలో సాయిరోహిత్, మోక్షితలు జూనియర్ డ్యూయెట్ వర్గంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. కూచిపూడి విభాగంలో జరిగిన పోటీలో మోక్షిత ఉత్తమ నటిగా నిలిచారు. ఈ చిన్నారులకు శ్రీకృష్ణ సాంస్కృతిక సంచాలకులు ప్రమీల, ఉన్నికృష్ణన్ అచ్యుతన్ బహుమతులు అందజేశారు.

నేడు సచివాలయ కన్వీనర్ల సమావేశం

పాతపట్నం: మండల కేంద్రంలోని బ్రహ్మణవీధి కూడలిలో ఉన్న కేఎస్ఎం ప్లాజాలో బుధవారం సాయంత్రం మూడు గంటలకు నియోజకవర్గంలోని గ్రామ సచివాలయం కన్వీనర్లతో సమావేశం నిర్వహించనున్నట్లు వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్ తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి హాజరుకానున్నారన్నారు. పాతపట్నం, హిరమండలం, కొత్తూరు, మెళియాపుట్టి, ఎల్.ఎన్.పేట మండలాలకు చెందిన సచివాలయాల కన్వీనర్లు హాజరు కావాలన్నారు. పాతపట్నంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందన్నారు.

విద్యుత్ సౌకర్యం పరిశీలన

ఎల్.ఎన్.పేట: మండలంలోని దొంకలబడవంజ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యుత్ సౌకర్యాన్ని ఎంపీడీఓ ఆర్ కాశీప్రసాద్, ఎంఈఓ ఎస్.శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. వీరితోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం



స్వామి వారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

సారవకోట: మండలంలోని కిన్నెరవాడ గ్రామంలో మంగళవారం వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న ఆలయ 53వ వార్షికోత్సవం పురస్కరించుకుని కల్యాణ మహోత్సవం నిర్వహించినట్లు అర్చకులు సిద్దయ్య స్వామి తెలిపారు.

నేడు ఓటర్ల దినోత్సవం

నరసన్నపేట: మండల కేంద్రం నరసన్నపేటలో బుధవారం ఓటర్ల దినోత్సవం నిర్వహించనున్నామని తహసీల్దార్ ఎ.సింహాచలం మంగళవారం తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ నిర్వహిస్తామని, అనంతరం మానవ హారం ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులు, ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైవీ సుబ్బారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి



వైవీ సుబ్బారెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, కుటుంబ సభ్యులు

ఎల్.ఎన్.పేట: తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డిని మంగళవారం పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాలకొండలోని పాలవలస రాజశేఖరం నివాసం వద్ద మర్యాదపూరంగా కలిశారు. విశాఖపట్నం విచ్చేసిన సుబ్బారెడ్డి పాలకొండలోని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పాలవలస రాజశేఖర్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డితో నియోజకవర్గ రాజకీయాలు, పలు సమస్యలపై ఎమ్మెల్యే చర్చించారు.

ఆమదాలవలస తహసీల్దార్‌కు అదనపు బాధ్యతలు

కొత్తూరు: కొత్తూరు తహసీల్దార్‌గా ఆమదాలవస తహసీల్దార్ వై.వి.పద్మావతిని డిప్యూటేషన్‌పై నియమించారు. ఈ మేరకు మంగళవారం డీఆర్వో నుంచి ఉత్తర్వులు వచ్చాయి. కొత్తూరు తహసీల్దార్‌గా పనిచేస్తున్న పి.బాలకు కలెక్టరేట్ కార్యాలయానికి రిపోర్టు చేయాలని ఉత్తర్వులు వెలువడ్డాయి.

11 మద్యం బాటిళ్ల స్వాధీనం

మెళియాపుట్టి: మండలంలోని ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో ఒడిశా మద్యం తరలిస్తూ ఓ వ్యక్తి పట్టుబడ్డారు. ఎస్ఈబీ ఎస్ఐ కల్యాణి ఆధ్వర్యంలో పోలీసులు వసుంధర గ్రామంలోని చెక్ పోస్టు వద్ద మంగళవారం సాయంత్రం నిర్వహించిన తనిఖీలు చేపట్టారు. 11 మద్యం బాటిళ్లను తరలిస్తుండగా ఓ వ్యక్తిని పట్టుకుని అరెస్ట్ చేశారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం



ఇల్లయ్యగారిపేటలో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పనే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నానని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని రామదాసుపేటలో రూ.77 లక్షలు, ఇల్లయ్యగారిపేటలో రూ.55 లక్షలతో రోడ్డు నిర్మాణాలకు మంగళవారం భూమిపూజ చేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తాగునీరు, సాగునీరు, రహదారులు, కాలువలు నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఇల్లయ్యగారిపేట వాసులు స్పీకర్‌కు పలు వినతులు అందించారు. శ్మశాన వాటికలో షెల్టర్, చేతిబోరు, శివాలయానికి వెళ్లే మార్గంలో రోడ్డు నిర్మాణం, ట్రాన్స్‌ఫార్మర్ లైన్‌ను మార్చాలని, తాగునీరు అందించాలని కోరారు. వెంటనే స్పందించి స్పీకర్ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బాడాన సునీల్‌కుమార్, వైస్ ఎంపీపీ వండాన వెంకటరావు, కిల్లి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు కొంచాడ గిరిబాబు, గుడ్ల మోహన్, కాకర్ల రాజారావు, వండాన సూరప్పు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రూ.98 లక్షలతో రహదారుల అభివృద్ధి



తురకపేట రోడ్డు వద్ద భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: పాతపట్నం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి రూ.98 లక్షలు విడుదలయ్యాయని, ఈ పనులు 20 రోజుల్లో పూర్తిచేయాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం తురకపేట సెంటర్, రావిచెంద్రి కూడలి వద్ద రహదారి పనులకు భూమి పూజ చేశారు. ఎల్.ఎన్.పేట మండలంలోని బొర్రంపేట వరకు అలికాం-బత్తిలి ప్రధాన రోడ్డులో మరమ్మతులు చేపట్టేందుకు రూ.33 లక్షలు విడుదలయ్యాయన్నారు. ఏబీ రోడ్డు తురకపేట సెంటర్ నుంచి మిరియాపల్లి వరకు మరమ్మతుల కోసం రూ.16 లక్షలు, ఏబీ రోడ్డు రావిచెంద్రి నుంచి చొర్లంగి వరకు రూ.8 లక్షలు, ఏబీ రోడ్డు శ్యామలాపురం నుంచి ఒంద్రుజ్వాల రోడ్డు మరమ్మతుల కోసం రూ.8 లక్షలు విడుదలయ్యాయన్నారు. కొత్తూరు మండలంలోని మరో రెండు రోడ్ల నిర్మాణానికి రూ.24 లక్షలు మంజూరయ్యాయని వివరించారు. శాశ్వత అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరంతం ఆలోచిస్తూనే ఉన్నారని తెలిపారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, జెడ్పీటీసీ కిలారి త్రినాథులు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, సర్పంచ్‌లు మొదలవలస యోగీశ్వరి, గాది కోటేశ్వరరావు, తహసీల్దార్ బి.ఎస్.ఎస్.సత్యనారాయణ, ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు పల్లి సంజీవ్, ముద్దాడ లక్ష్మణరావు, కొల్ల లక్ష్మునాయుడు, కొల్ల రాము, బలగ గోవిందరావు, రెడ్డి లక్ష్మణరావు, కెల్ల గణపతి, రెడ్డి సీతారాం, చెట్టు రాము, శివ్వాల షణ్ముఖరావు పాల్గొన్నారు.

టీడీపీవి అర్థంలేని ఆరోపణలు



మాట్లాడుతున్న తమ్మినేని చిరంజీవినాగ్

పొందూరు: రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా, అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్ సామాజిక పింఛన్లను అందిస్తున్నామని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. పొందూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అర్థంలేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. నియోజవర్గంలో అర్హులైన 2 వేల మందికి పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. పింఛన్ల లబ్ధిదారుల అర్హతను నిర్ణయించేది సచివాలయ సిబ్బంది, ఎంపీడీఓలని గుర్తుచేశారు. తప్పుడు పెన్షన్లు ఇస్తే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. సదరం సర్టిఫికెట్లు మంజూరు చేసిన వారిని పట్టుకోవాలన్నారు. దొంగ ఆధార్ కార్డులు, సదరం సర్టిఫికెట్లకు కేరాఫ్ అడ్రస్ సరుబుజ్జిలి మండలంలోని మతలబుపేట పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులని అన్నారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్ కుమార్, గుడ్ల మోహన్, బాడాన కృష్ణ, అనకాపల్లి గోవింద తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లిక



సారవకోట మండలంలోని అవలింగి జేబీటీ పాఠశాల ఆవరణలో బుధవారం జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకుని వేసిన రంగవల్లిక ఆకట్టుకుంది. పాఠశాల డైరెక్టర్ మోహనగాంధీ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ఈ రంగవల్లికను పాఠశాల ఉపాధ్యాయులు వేశారు.

\- సారవకోట